జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 19 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 6



## మంత్రి తుమ్మలను కలిసిన ఆదివాసీ మహిళలు



**దమ్మపేట, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావును గురువారం గండుగులపల్లి లోని వారి స్వగృహంలో ఆదివాసీ మహిళల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా మహిళలు తమ సొంత భాషలో మంత్రివర్యులతో మాట్లాడి తమ యోగక్షేమాలు, సమస్యలు వివరించారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి పథకాలు అన్ని అందుతున్నాయని

మిగతా 2 లో...




## కలుషిత నీరు తాగి అవస్థలు పడుతున్న విద్యార్థులు





- పాఠశాలలో డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ లేకపోవడంతో విద్యార్థులకు నీటి కష్టాలు
- పాఠశాలలో ఉన్న చేతి పంపు నుంచి వస్తున్న కలుషిత నీరే వారి దాహార్తిని తీరుస్తుంది
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అన్నారు కనీసం మంచినీళ్లు ఇవ్వడం లేదు
- ప్రభుత్వ తీరు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు ఆగ్రహం

2 లో..

## అప్పారావుపేట, అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలకు మూడు రోజుల సెలవు




**దమ్మపేట, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దమ్మపేట మండలం, అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ,అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ రాబోయే మూడు రోజులు మూసివేయడం జరుగుతుందని టీ జి ఆయిల్ ఫెడ్ తరపున ప్రకటన విడుదల చేసారు, ఈ ప్రకటనను జనరల్ మేనేజర్, అప్పారావుపేట మేనేజర్, అశ్వారావుపేట మేనేజర్, డి.ఓ. అశ్వారావుపేట, డి.ఓ. ఖమ్మం సంయుక్తంగా విడుదల చేశారు. గత వారం రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అధిక వర్షాల ప్రభావం వ్యవసాయ రంగంపై తీవ్రంగా పడింది. ముఖ్యంగా అప్పారావుపేట, అశ్వారావుపేట పరిసర ప్రాంతాల రైతులు పెద్ద ఎత్తున గెలలను (పామాయిల్) రెండు ఫ్యాక్టరీలకు తరలించడంతో, నిరంతర సరఫరా కొనసాగుతూ ఉంది. ఒకేసారి అధిక మొత్తంలో గెలలు చేరడం వల్ల ఫ్యాక్టరీల ప్రాసెసింగ్ సామర్థ్యంపై ఒత్తిడి ఏర్పడింది.ఈ పరిస్థితుల్లో, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గెలల ప్రాసెసింగ్ సజావుగా సాగేందుకు, శుక్రవారం (సెప్టెంబర్ 19), శనివారం (సెప్టెంబర్ 20), ఆదివారం (సెప్టెంబర్ 21) తేదీలలో అప్పారావుపేట మరియు అశ్వారావుపేట ఫ్యాక్టరీలకు మూడు రోజుల సెలవు ప్రకటించడమైనదని టీ జి ఆయిల్ ఫెడ్ వారు తెలియజేసారు .సోమవారం (సెప్టెంబర్ 22) నుండి మునుపటిలాగే ఫ్యాక్టరీలు గెలల స్వీకరణను కొనసాగిస్తాయి. అందువల్ల దమ్మపేట మండల రైతు సోదరులు సహకరించి, సూచించిన తేదీలలో గెలలు ఫ్యాక్టరీలకు తీసుకురాకుండా, సోమవారం నుండి యథావిధిగా సరఫరా చేయాలని మేనేజ్మెంట్ విజ్ఞప్తి చేసింది.

## సూక్మలో ఎన్ కౌంటర్


- ఒక మహిళా మావోయిస్టు మృతి
- మృతి చెందిన మావోయిస్టు పై ఐదు లక్షల రివార్డ్
- ఆయుధాలు , పేలుడు పదార్థాలు , సాహిత్యం స్వాధీనం



बुस्की नुप्पो (एसीएम)
मलांगेर एरिया कमेटी



2 లో...



2 లో..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు వేడి రాజకీయ వాతావరణాన్ని సృష్టించాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభావం ఇప్పుడు పల్లెల వరకు విస్తరించగా, టీఆర్ ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) మాత్రం గట్టి పరీక్షను ఎదుర్కొంటోంది.

● పినపాక, ప్రజాజ్యోతి

## పినపాకలో కాంగ్రెస్ హవా... బీఆర్ ఎస్ కు గడ్డుకాలం

## సూక్మలో ఎన్ కౌంటర్

**చర్ల, సెప్టెంబర్ 18:(ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లోని నక్సల్ ప్రభావిత ప్రాంతమైన సుక్మాలో గురువారం జరిగిన ఎన్కౌంటర్లో పోలీసు సిబ్బంది ఒక మహిళా నక్సలైట్ ను హతమార్చారు. గదిరాస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుఫ్డి పెర్మాపారా మధ్య ఉన్న అడవి కొండలలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారం ఆధారంగా భద్రతా దళాలు శోధింపు ఆపరేషన్ చేపట్టాయని సుక్మా పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ తెలిపారు. ఈ ఆపరేషన్ సమయంలో, డిఆర్జి బృందం మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్కౌంటర్లో, సైనికులు మలంగిర్ ఏరియా కమిటీకి చెందిన మహిళా సభ్యురాలు బూస్కీ నుప్పో(ఏసిఏం )ను హతమార్చారు, ఆమెకు రూ. 5 లక్షల రివార్డు ప్రకటించారు. సైనికులు మృతదేహాన్ని ఆయుధాలను సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు.ఎన్ కౌంటర్ స్థలం నుండి స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు 315 బోర్ రైఫిల్ ఒక పీస్, 315 రైఫిల్ కార్ట్రిడ్జలు ఐదు పీస్ లు, వైర్ లెస్ సెట్ ఒక పీస్, డిటోనేటర్ ఎనిమిది పీస్ లు , కార్డెక్స్ వైర్ సుమారు పది మీటర్లు, జెలటిన్ రాడ్ నాలుగు , బ్యాక్ ప్యాక్ ఒకటి , గన్ పౌడర్ , రేడియోలు పది ,బండా ఒకటి , నక్సలైట్ సాహిత్యం ,ఇతర రోజువారీ ఉపయోగకరమైన సామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన నక్సలైట్ అనేక ప్రధాన సంఘటనలలో పాల్గొన్నట్లు అధికారులు అన్నారు .బస్తర్ రేంజ్ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్ రాజ్ పి. మాట్లాడుతూ మావోయిస్టు కార్యకర్తలు మావోయిజం అంతరించిపోయే దశలో ఉందనే వాస్తవాన్ని అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ పునరావాస విధానాన్ని సద్వినియోగం చేసుకుని హింసను విడిచిపెట్టి జన జీవనం స్రవంతిలో చేరాల్సిన సమయం ఆసన్నమైంది అని అన్నారు .

## మంత్రి తుమ్మలను కలిసిన ఆదివాసీ మహిళలు

(మొదటి పేజీ తరువాయి... )

,అడవుల్లో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సాగు భూములకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలు, విద్య, ఆరోగ్య సదుపాయాల లోపాలను ఆదివాసీ మహిళలు మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి తుమ్మల వారు చెప్పేది శ్రద్ధగా విని, ప్రతి అంశాన్ని గమనించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఆదివాసీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక పథకాలు రూపొందించబడ్డాయి. ప్రతి గ్రామానికి ప్రభుత్వ సదుపాయాలు చేరేలా చర్యలు తీసుకుంటాం. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం రంగాల్లో మరింత సహాయం అందిస్తాం అని తెలిపారు.ఆదివాసీ మహిళలు మంత్రివర్యుల స్పందనతో సంతృప్తి వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## కల్వ సుజాతను మర్యాదపూర్వకంగా కలిసిన నాగేశ్వరరావు



**ఇల్లందు, సెప్టెంబర్ 18, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను గురువారం హైదరాబాద్ లోని ఆమె స్వగృహంలో ఇల్లందు ఆర్య వైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పొద్దుటూరు నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కార్పొరేషన్ కృషి చేయాలని కోరారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు పెద్దఎత్తున నిధులు సమకూర్చి, వారి భవిష్యత్తు ఎదుగుదలకు తోడ్పాటు అందించాలన్నారు. పేద కుటుంబాలకు హెల్త్ ఇన్సూరెన్స్ అందించడంలో, వ్యాపార పరమైన రుణాలు మంజూరు చేయడంలో కార్పొరేషన్ చురుకుగా వ్యవహరించాలని కోరారు. తను చెప్పిన అంశాలపై చైర్మన్ కల్వ సుజాత సానుకూలంగా స్పందించినట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఆర్యవైశ్య జిల్లా ఇంచార్జ్ బాధ్యతలులను అప్పగించాలని వినతి పత్రం అందజేశారు. తనకు జిల్లా ఇంచార్జ్ బాధ్యతలు ఇస్తే జిల్లా మొత్తం పర్యటించి పేద ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

# కలుషిత నీరు తాగి అవస్థలు పడుతున్న విద్యార్థులు



**చంద్రుగొండ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:** ప్రభుత్వాలు ఎన్ని మారిన ప్రభుత్వ పాఠశాలల తలరాతలు మారడం లేదు. ఏ ప్రభుత్వం వచ్చిన ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడిపిస్తున్నామని చెప్పుకునే పాలకులు కనీసం విద్యార్థులు తాగేందుకు నీళ్లు కూడా ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది అంటే దీనికి కారణం ఎవరు..? పాలించే పాలకుల...? ప్రభుత్వ అధికారుల..? అని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 360 మంది విద్యార్థిని విద్యార్థులకు, తిప్పలు తప్పడం లేదు.. గత ప్రభుత్వంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ నిర్మాణం అసంతృప్తిగా వదిలేశారు విద్యార్థులు తాగేందుకు కనీసం నీరు దొరకకపోవడంతో మంచినీటి కోసం విద్యార్థులు అల్లాడిపోతున్నారు. పాఠశాలలో ఉన్న చేతి పంపు ద్వారా వస్తున్న నీటిని తాగి కడుపు నింపుకునే దుస్థితి ఏర్పడింది. ఆ చేతి పంపులో సైతం నీరు మురికిగా, కలుషితమై, వస్తున్న కూడా చేసేదేమీ లేక ఆ నీటిని తాగి దాహార్తిని తీర్చుకుంటున్నారు. దీంతో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. దీంతో దగ్గు జలుబు జ్వరం దురద వంటివి వ్యాప్తి చెంది అనారోగ్యాల పాలవుతున్నారు. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పాఠశాలలో టాయిలెట్లు, మరుగుదొడ్లు,కూడా అందుబాటులోకి రాకపోవడంతో విద్యార్థుల బాధలు వర్ణనాయితం, అలాగే పాఠశాల ప్రాంగణంలో క్రీడలు నిర్వహించుకునేందుకు క్రీడా ప్రాంగణం సరిగా లేకపోవడంతో విద్యార్థులు క్రీడలు నిర్వహిస్తున్నప్పుడు దెబ్బలు తగిలి గాయాలు పాలు అవుతున్నారు. దీంతో వారు కూడా క్రీడలపై ఆసక్తి కనబరచడం లేదు.. దీనికి తోడు పాఠశాలకు కోతులు బెడద కూడా అధికంగా ఉంది పిల్లలు భోజనం చేసే సమయంలో కోతులు సైతం దాడులు చేస్తున్నాయి దీంతో విద్యార్థులు భోజనం చేయాలంటేనే జంగుతున్నారు. పాఠశాల ప్రహరీకి సోలార్ నిర్మాణం చేపడితే కోతుల బెడద తగ్గుతుందని విద్యార్థులు అంటున్నారు. ఇలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనేక సమస్యల నడుమ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే పాఠశాలపై ప్రత్యేక దృష్టిసారించి తక్షణమే విద్యార్థులకు త్రాగేందుకు డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ , టాయిలెట్లు, మరుగుదొడ్లు, పాఠశాలకు సోలార్ విద్యుత్, విద్యార్థులు ఆడుకునే విధంగా క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

### ఇదే విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏం ఉప్పల్ రెడ్డి ని వివరణ కోరగా....

నేను ఇటీవలే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. ఈ పాఠశాలలో 320 మంది విద్యార్థులు, 20కి పైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరందరికీ తాగేందుకు డ్రింకింగ్ వాటర్ పాఠశాలలో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అయినా కూడా ప్రతిరోజు బయట నుంచి 200 లీటర్లు మినరల్ వాటర్ ను కొనుగోలు చేస్తున్నామన్నారు. అయినా కూడా విద్యార్థులకు అవి సరిపోవడం లేదు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని. త్వరలోనే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# పినపాకలో కాంగ్రెస్ హవా... బీఆర్ ఎస్ కు గడ్డుకాలం

**పినపాక, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు వేడి రాజకీయ వాతావరణాన్ని సృష్టించాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభావం ఇప్పుడు పల్లెల వరకు విస్తరించగా, టీఆర్ ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) మాత్రం గట్టి పరీక్షను ఎదుర్కొంటోంది.



### అధికార హవా – కాంగ్రెస్ పుంజుకోలు

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పినపాకలో పార్టీ శక్తి బలపడింది. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రత్యేకించి ఇందిరమ్మ ఇళ్ల పథకం, చెరువుల పునరుద్దరణ , గృహ జ్యోతి,500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంటివి. మహిళా శక్తి కార్యక్రమాలు గ్రామీణ వర్గాల్లో కాంగ్రెస్ కు అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. స్థానిక కాంగ్రెస్ నేతలు ప్రజలతో మమేకమై "ప్రభుత్వమే మన వెంటే ఉంది" అనే నమ్మకాన్ని కల్పిస్తున్నారు.

### బిఆర్ ఎస్ లో గందరగోళం

అధికారాన్ని కోల్పోయిన తరువాత పినపాకలో టీఆర్ ఎస్ పరిస్థితి బలహీనంగా మారింది. వర్గపోరు, నాయకుల మధ్య అవగాహన లోపం, కేడర్ ఉత్సాహం తగ్గిపోవడం,పార్టీకి మైనస్ గా మారాయి. గ్రామీణ ప్రజల్లో "అధికారంలో లేని బీఆర్ ఎస్ మన సమస్యలను ఎలా పరిష్కరిస్తుంది?" అనే ప్రశ్న గట్టిగా వినిపిస్తోంది. ఈ అభిప్రాయమే బీఆర్ ఎస్ కు నిజమైన గడ్డుకాలంగా మారింది.

### బీజేపీ ప్రయత్నాలు

ఈ రెండు పార్టీల పోటీ మధ్య బీజేపీ కూడా గ్రామాల్లో అడుగులు వేసి ప్రజలతో కలిసే ప్రయత్నం చేస్తోంది. అయితే, పినపాకలో కాంగ్రెస్ ప్రభావం బలంగా ఉండటంతో బీజేపీకి అంతగా అవకాశాలు లేవని స్థానిక విశ్లేషకులు చెబుతున్నారు.

### ప్రజల్లో వినిపిస్తున్న చర్చ

గ్రామాల అంచెల్లో, రైతు బజార్లలో, టీ దుకాణాల్లో ఒకే మాట వినిపిస్తోంది—

"ఈసారి కాంగ్రెస్ అధికారంలో ఉంది... మన సమస్యలు త్వరగా పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థికే ఓటు వేయాలి."

ఈ మాటల్లోనే స్థానిక జనాభిప్రాయం స్పష్టంగా ప్రతిబింబిస్తోంది.

### పరిశీలకుల అంచనా

రాజకీయ విశ్లేషకులు చెబుతున్నట్లుగా, పినపాక మండలంలో కాంగ్రెస్ ఆధిపత్యం దాదాపు ఖాయం. స్థానికంగా అభ్యర్థుల ఎంపికను జాగ్రత్తగా చేసుకుంటే కాంగ్రెస్ విజయాన్ని నమోదు చేసే అవకాశం ఉంది. టీఆర్ ఎస్ అంతర్గత సమస్యలను అధిగమించకపోతే, పార్టీ పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఊడిపోతున్న కట్టుబడి,వృధాగా పెట్టుబడి

- మనఊరు మనబడి పనుల్లో డొల్లతనం.
- ఊడిపోతున్న టైల్స్ . విరిగిననల్లాలు.





**జూలూరుపాడు, సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి. )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని జూలూరుపాడు,గుండ్లరేవు గ్రామంలో మన ఊరు మనబడి నిధులతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే ఉద్దేశంతో ప్రభుత్వం పాఠశాలలకు నిధులు మంజూరు చేసింది ఈ క్రమంలో పాఠశాలలో విద్యుత్ సౌకర్యం, మంచి నీటి సౌకర్యంతో పాటు పిల్లలకు ఉక్కపూత కలగ కుండా ఫ్యాన్లను సైతం ఏర్పాటు చేశారు. అయితే ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పనులు కూడా చకా చకా జరిగి పోవడం జరిగింది. అయితే జూలూరుపాడు,గుండ్లరేవు పాఠశాలలో చేసిన పనుల్లో డోల్లతనం కనిపిస్తోంది కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా లేక పర్యవేక్షణ లోపమా తెలియదు కానీ పిల్లల మంచినీటి కోసం ఏర్పాటు చేసిన సింకులు,కుళాయిలు సైతం విరిగిపోయి , బెడ్డు కుఅంటించిన టైల్స్ సైతం ఊడిపోతున్నాయి అయితే ఇలాంటి నాసిరకం పనులు జరుగుతున్నప్పుడు అధికారుల పర్యవేక్షణ లోపం కనిపిస్తోంది .అయితే అక్కడ ఏర్పాటు చేసిన లక్ష్యం ఒకటైతే నిర్లక్ష్యంతో మంచినీటి కుళాయిల కోసం ఏర్పాటు చేసిన ప్లాట్ఫారం టైల్స్ ఊడిపోతున్నాయి దర్శనమిస్తున్నాయి. అయితే మండల వ్యాప్తంగా ఉన్న స్కూళ్లలో ఇదే పరిస్థితి ఉంది. ఈ నిర్మాణాలు గత ప్రభుత్వంలో జరిగాయి,విద్యార్థులకు మంచినీళ్ల కోసం ఇబ్బందులు కలుగుతున్నాయి. అయితే అధికారులు ఈ విషయమై పర్యవేక్షణ చేయాల్సి ఉంది.

## యూరియా కొరతను నివారించనిచో కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం

- ఏఐకేఎంఎస్ తుపాకుల నాగేశ్వరరావు



**టేకులపల్లి,సెప్టెంబర్18,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏఐకేఎంఎస్ అధ్యక్షులు ఎట్టి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రైతాంగం యూరియా కొరతతో అనేక అవస్థలు పడుతున్నారని వారు ఆరోపించారు. యూరియా కొరత నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో వైఫల్యం చెందిందని వారు అన్నారు.జిల్లాలో మొక్కజొన్న, పత్తి, వరి తదితర పంటలు వేసిన రైతాంగం వాటికి తగు యూరియా సరిపోక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియా అందించకపోగా వారిని రోజుల తరబడి తిప్పుకుంటున్నారని దీనితో వారు ఆర్థికంగా నష్టపోతున్నారని వారు ఆరోపించారు. ప్రతి రైతుకు కనీసం నాలుగు కట్టల యూరియా ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని రైతులకు యూరియా అందించకపోతే అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు,ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు హర్జా భుక్య, భూక్య నర్సింగ్,మాజీ సర్పంచ్ భూక్యా కీర్య ,కోడం రవి,మల్లెల పొట్టయ్య,పూణెం సమ్మయ్య, బుర్కా రమేష్,పూసం రుక్కమ్మ, గుగులోతు రామచంద్,ఈసం సూరయ్య, కోరం జగపతి తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల హక్కుల కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శివనాయక్ పిలుపు



**టేకులపల్లి,సెప్టెంబర్ 18, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని సేవాలాల్ సేన మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు భూక్య దేవ్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు శివనాయక్ హాజరైన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని వారు ఆరోపించారు.ఈ నేపథ్యంలో బంజారా యువత మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త జోన్ నెంబర్ సృష్టించి బంజారాలను వేరుచేసే యత్నం చేస్తోందని ఆరోపిస్తూ,దానికి వ్యతిరేకంగా దశలవారీగా పోరాటం చేపడతామని తెలిపారు. రాబోయే సెప్టెంబర్ 25న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కమిటీ, 22 మండల కమిటీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో నిర్వహించే సమావేశంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోతు హుస్సేన్ నాయక్ పాల్గొని భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నారని ఆయన తెలిపారు. ఆ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా రైతు సేన అధ్యక్షుడు పాపావత్ రాందాస్ నాయక్, యువసేన నాయకులు రాము నాయక్, జగదాంబ దేవి సేవ సమితి నాయకులు ధరావతు కృష్ణ నాయక్, మండల కమిటీ నాయకులు ధరావత్ జగపతిబాబు నాయక్, సుభాష్ నాయక్, సంతోష్ నాయక్, విజయ్ నాయక్, గోరో నాయక్, మంగిలాల్ నాయక్, వీరు నాయక్ పాల్గొన్నారు.

## భద్రాచలం ఆర్టీసీ డిపోకు కొత్త డీఎం గా పి. జంగయ్య

**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:** భద్రాచలం ఆర్టీసీ డిపోకు నూతన డీఎంగా పి. జంగయ్య గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మహబూబ్‌నగర్ డిపో నుండి పదోన్నతిపై భద్రాచలానికి బదిలీ అయిన ఆయనను సిబ్బంది స్వాగతించారు.పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఆర్టీసీ డిపోకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని, ఇది మూడు రాష్ట్రాల సరిహద్దులో ఉండటంతో ప్రయాణికుల రాకపోకలు ఎక్కువగా ఉండే కేంద్రంగా గుర్తింపు పొందిందని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే తన ముఖ్య ధ్యేయమని, బస్సుల సమయపాలన, శుభ్రత, సమన్వయం పట్ల మరింత శ్రద్ధ తీసుకుంటానని హామీ ఇచ్చారు. సిబ్బంది సహకారంతో డిపో అభివృద్ధికి చేస్తానని తెలిపారు.

## ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల వేతన కోతలు వెనక్కి తీసుకోవాలి

- మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి:** రాష్ట్రంలోని మైనారిటీ గురుకులాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు (టిజిటి), పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు (పిజిటి), జూనియర్ లెక్చరర్ల (జేఎల్) వేతనాలను గతంలో మాదిరిగానే యథావిధిగా కొనసాగించాలని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పాల్వంచలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రెండు నెలల తర్వాత తాజాగా వేతనాలు విడుదల చేసిన ప్రభుత్వం, అందులో భారీ కోతలు విధించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు, రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తూ, నిరంతరం శ్రమిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల వేతనాల్లో ఈ కోతలు వారిని తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నాయని అన్నారు, ప్రభుత్వం జూనియర్ లెక్చరర్లకు 11,600, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లకు 13,195, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లకు 10,460 చొప్పున కోతలు విధించినట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకొని, గతంలో మాదిరిగానే యథావిధిగా వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు.

## పంట పొలాలను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

**చంద్రుగొండ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో సాగవుతున్న వరి, పత్తి, మునగా, పంటలను కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం శాస్త్రవేత్తలు శుక్రవారం పరిశీలించారు. అదే విధంగా చంద్రుగొండ మండలంలో చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా ముగ్గురు రైతులకు అందజేసిన వరి విత్తనాలకు సంబంధించిన పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. అలాగే పత్తి పంట్టలను పరిశీలించి పత్తిలో ఏర్పడే రసం పీల్చుపురుగులు, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అక్కడి నుంచి మునగ సాగును పరిశీలించి మునగ పంటను కత్తిరింపు చర్యలు చేపట్టినప్పుడు కత్తిరించినచోట కోక్ పేస్ట్ పూయాలన్నారు ఇలా చేయడం ద్వారా మునగలో తెగుళ్లు సోకవన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ భరత్, ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త శివ, నవీన్, కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి జి వినయ్, విస్తరణ శాఖ అధికారి శ్రీనివాస్, రైతులు రఫీ, నాగేంద్రబాబు, రాధాకృష్ణ, నవీన్, జగదీశ్వరరావు,పాల్గొన్నారు.



## శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

- ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా



**జూలూరుపాడు, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** జూలూరుపాడు మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ కేంద్రం లేకపోవడం వల్ల మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని , అధికారులు స్పందించి తక్షణమే ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా డిమాండ్ చేశారు, గతంలో ఆధార్ కేంద్రాలు ఉన్నప్పటికీ ఆధార్ కేంద్రాల వద్ద ప్రజలు అధిక సంఖ్యలో నమోదు ప్రక్రియలు కొనసాగించేవారు ఇక్కడ లేకపోవడం వల్ల కొత్తగూడెం, సుజాతనగర్ చంద్రుగొండ ప్రాంతాలకు వెళ్లవలసిన పరిస్థితి నెలకొంది చిన్నపిల్లలకు కొత్త ఆధార్,విద్యార్థులు అప్డేట్స్, పింఛన్ పొందే లబ్ధిదారులు అధిక సంఖ్యలో ఉండటం వల్ల అధికారులు వారి అవసరాలను గుర్తించి జూలూరుపాడులో శాశ్వత ఆధార్ కేంద్రం ను జిల్లా కలెక్టర్ స్పందించి ఏర్పాటు చేయాలని కోరారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ(రూరల్ ),సెప్టెంబర్ 18,ప్రజా జ్యోతి:** మండలం కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారం 108 సువర్ణ పుష్పములతో వైభవంగా సువర్ణ పుష్పార్చన జరిగింది.అమ్మవారికి హారతి,మంత్రపుష్పం,నివేదనతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదములు స్వీకరించారు. కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి,పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు.

## బూరుగుపాడులో వైద్య శిబిరం



**చర్ల, సెప్టెంబర్ 18: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న బూరుగుపాడు గ్రామంలో గురువారం డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం లో జ్వరం తో బాధపడుతున్న ముగ్గురికి ఆర్ డీ టి మలేరియా పరీక్షలు నిర్వహించగా ఆ పరీక్షల్లో వారికి మలేరియా లేదని రావటంతో మాములు జ్వరంగా నిర్ధారించి మందులు ఇచ్చారు. ఈ ఆరోగ్య శిబిరంలో సాధారణ వ్యాధులకు కు మందులు ఇచ్చారు రాఫీడ్ ఫీవర్ సర్వే చేయించడం జరిగింది. గర్భిణీ స్త్రీలను పరీక్షించి గర్భిణి స్త్రీలు సురక్షితమైన ప్రసవం కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తప్పకుండా రావాలి అని చెప్పారు . ఈ సందర్భగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ ఎవరికైన జ్వరం వస్తే శ్రద్ధ చెయ్యకుండా పి హెచ్ సి కి రావాలి అని అన్ని పరీక్షల అందుబాటులో ఉన్నాయి అని అన్నారు . వర్షాకాలం కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా చూసుకోవలనిదోమ తెరలను వినియోగించుకోవాలనిఎల్లప్పుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని చెప్పారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్ మెడికల్ ఆఫీసర్, బాబు రావు హెచ్ ఈ ఓ, తిరుపతమ్మ హెల్త్ సూపర్ వైజర్, ముత్తమ్మ ఏ ఎన్ ఎమ్, వేణు హెల్త్ అసిస్టెంట్, ఆశా కార్యకర్త రాజీ, తదితరులు పాల్గొన్నారు .

## కొయ్యురులో ప్రత్యేక ఆరోగ్య శిబిరం



**చర్ల, సెప్టెంబర్ 18: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేకమైన ఆరోగ్య శిబిరం నిర్వహించారు . ఈ శిబిరంలో డాక్టర్ గోపీనాథ్ ఎండి జనరల్ ఫిజిషియన్ చే వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు వారికి వివిధ రకాల వ్యాధులకు మందులు అందించడం జరిగినది. అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేసారు. ఈ వైద్య శిబిరం పై ప్రజలు సంతోషంగా వ్యక్తం చేశారు. ఈ శిబిరం లో 153 మంది వైద్యసేవలు పొందారు. ఈ సందర్భగా శ్రీధర్ మాట్లాడుతూ ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం చాలా అద్భుతమైన కార్యక్రమం అనిఈ కార్యక్రమంలో నిర్వహించబడే ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలను అందరు ఉపయోగించుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమం కి డాక్టర్ శ్రీధర్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చర్ల, డాక్టర్ హారిక మెడికల్ ఆఫీసర్ చర్ల, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగం పై అవగాహన సదస్సు



**చర్ల, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆదేశాల మేరకు చర్ల లోని లక్ష్మి కాలనీ శాఖా గ్రంథాలయం ఆద్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా సిఐ రాజువర్మ హాజరయ్యి విద్యార్దినీ, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు భానిసగా మారి జీవితాలను దుర్భరస్దితిలోకి మార్చుకోవద్దని చిన్ననాటి నుండే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ సన్మార్గంలో పయనించాలని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలని తద్వారా తల్లిదండ్రులతో పాటు గ్రామానికి పేరుప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కేశవ్, గురుదేవ్ విద్యాలయం ప్రదానోపాద్యాయుడు హెచ్ జి వి ప్రసాద్, లైబ్రేరియన్ చుక్కబొట్ల వంశీకృష్ణ, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# మా నోటి కాడ కూడు గుంజుకోవద్దు..

- కాంగ్రెస్ కు ఓట్లు వేసి నందుకే జీతాలు తగ్గిస్తారా..?
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట హాస్టల్ వర్కర్ల ధర్నా
- ముఖ్యమంత్రి, మంత్రికి సమస్యలు వివరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయం...







**మణుగూరు, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి):** జీతాలు తగ్గించి మా నోటి కాడ కూడు గుంజుకోవద్దంటూ... గిరిజన హాస్టల్ వర్కర్లు పినపాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఓట్లు వేసి కాంగ్రెస్ ను గెలిపించినందుకు మా జీతాలు తగ్గిస్తారా? అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన జీవోలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి జీతాలు తగ్గించాలని నిర్ణయించడం ఎంత వరకు సమంజసం అని డైలీ వేజ్ హాస్టల్ వర్కర్లు ఘాటుగా ప్రశ్నించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ అలాగే గిరిజన సంక్షేమ శాఖ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో హాస్టల్ వర్కర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గిరిజన హాస్టల్ వర్కర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అదేవిధంగా మంత్రితో గిరిజన కార్మికుల జీతాలు తగ్గించే విధంగా ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని రద్దు చేసే విధంగా ముఖ్యమంత్రితో గిరిజన సంక్షేమ శాఖ మంత్రితో రేపు హైదరాబాదులో మాట్లాడుతానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. జీతాలు తగ్గించే జీవో నెం 64, క్యాటరింగ్ జీవో నెం 527 రద్దు చేయించటానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వంతో మాట్లాడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా నాయకులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే. బ్రహ్మాచారి మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్ల జీతాలు తగ్గించే జీవో 64ను, ఔట్సోర్సింగ్ వర్కర్ల జీతాలు తగ్గించే జీవో 527ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 64 వల్ల డైలీ వేజ్ వర్కర్ల జీతాలు రూ.26,800 నుండి రూ.11,700కు తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా జీవో 527 అమలు చేయడం ద్వారా అవుట్సోర్సింగ్ వర్కర్ల జీతాలు రూ.15,600 రావాల్సి ఉండగా రూ. 9,200కు తగ్గించారని పేర్కొన్నారు. జీతాలు తగ్గించే ఈ రెండు జీవోలను రద్దు చేసే విధంగా ఒత్తిడి చేయాలని జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన వర్కర్లకు అన్యాయం జరుగుతుంటే ఉమ్మడి జిల్లాలో ఉన్న ఐదుగురు గిరిజన ఎమ్మెల్యేలు ఎందుకు నోరు విప్పటం లేదని జేఏసీ తీవ్రంగా ప్రశ్నించింది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన జీతాలు తగ్గించే జీవోలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని మండిపడ్డారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటేనా అని జేఏసీ ప్రశ్నించింది. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం రూ.26, 800 డైలీ వేజ్ వర్కర్లకు ఆరు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని, జీవో 60 ప్రకారం రూ.15,600 చొప్పున 15 అవుట్సోర్సింగ్ వర్కర్లకు 10 నెలల బకాయి వేతనాలు చెల్లించాలి డిమాండ్ చేశా రు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె యధావిధిగా కొనసాగుతుందని ప్రకటించారు. ఏడవ రోజు సమ్మెకు సిపిఎం మణుగూరు సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నైనారపు నాగేశ్వర రావు సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హీరాలాల్, చందా జలంధర్, కౌసల్య, పండా మంగమ్మ, కుమారి, రామచంద్రయ్య, జీవా, లక్ష్మి, ముసలయ్య, పాపయ్య, శ్రీరాములు, స్వరూప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు తగ్గించే జీవోను రద్దుచేయాలి



**చర్ల, సెప్టెంబర్ 18: (ప్రజా జ్యోతి ):** చర్లమండల కేంద్రంలోని వుంజుపల్లి ఆశ్రమ బాలుర పాఠశాలలో జరుగుతున్నా ఏడవ రోజు సమ్మెకు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి ఐ టీ యు ) మద్దతు తెలియచేసారు . ఈ సందర్భగా అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి . పద్మ మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్ల తగ్గించే జీవో నెంబర్ 64ఔట్సోర్సింగ్ వర్కర్ల జీతాలను తగ్గించే జిఓ నెంబర్ 527 జీవో లను క్షణమే రద్దు చేయాలని పాత జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని వారు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజే జేస్తున్నామని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాల్సిన ప్రభుత్వాలు ఉన్న జీతాలను తగ్గిస్తూ జీవోలను విడుదల చేయటం దుర్మార్గమని అన్నారు. గిరిజన కార్మికుల నోటి దగ్గర బువ్వ గుంజుకునే ప్రభుత్వ చర్యలను తిప్పికొట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని డైలి వేజ్ వర్కర్లకు 6నెలల బకాయి వేతనాలు చెల్లించే విధంగా తక్షణమే ట్రెజరీలకి ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ వర్కర్లకు జీవో 60ప్రకారం 15,600వేతనం ఇవ్వాలని 10 నెలల వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులను పెట్టి సమ్మెను విచ్చిన్నం చేయాలని ప్రయత్నం చేస్తే సమ్మె ను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సమ్మెకు మద్దతు తెలియజేసిన వారు సి ఐ టీ యు మండల కన్వీనర్ పాయం రాధకుమారీ అంగన్వాడి రాష్ట్ర కమిటీ సభ్యులు విజయశీల, రాణి ,జయసుద, డైలీ వేజ్ ఔట్సోర్సింగ్ వర్కర్లు సడాలమ్మ ,విజయలక్ష్మి, మహేశ్వరి, కనకమ్మ, రమణ ,భద్రమ్మ ,రాము, రత్తాలు, తదితరులు పాల్గొన్నారు.

## డైలీ వేజ్ వర్కర్లును పర్మినెంట్ చేయాలి

- చర్ల ఆదివాసి టీచర్స్ అసోసియేషన్

**చర్ల, సెప్టెంబర్ 18: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం ఏ హెచ్ ఎస్ ఉంజుపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల సమ్మెకు చర్ల ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ మద్దతు తెలియజేస్తూ వారి ధర్నాలు సంఘీభావం తెలియచేసారు . ఈ సందర్భగా వారు మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్లకు రావలసిన పది నెలలు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి అని 2021 లో టిఆర్ఎస్ గవర్నమెంట్ ఇచ్చిన 64 జి ఓ . ని తక్షణమే నిలుపుదల చేయాలి అని ఈ జీవో వల్ల డైలీ వేజ్ వర్కర్లు పనిచేస్తున్న వేతనం తగ్గిపోతుంది కాబట్టి ఈ జి ఓ ని నిలుపుదల చేసి గతంలో జిల్లా కలెక్టర్ పరిధిలో ఇచ్చిన కొత్త జీవో ఆధారంగా వారికి వేతనాలు ఇవ్వాలని అలాగే సీనియార్టీ నిండిన వాళ్లందరని పర్మినెంట్ చేయాలని ఏ టి ఏ డిమాండ్ చేసారు . రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ఆశ్రమం పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు వారికి మద్దతు తెలియచేస్తున్నామని ఈ డైలీ వేజ్ వర్కర్ల విషయంపై భద్రాచలం ఐటిడిఏ పిఓ కి మా సంఘం తరపున వారికి వినతి పత్రం ఇస్తాం అని అలాగే ట్రైబల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి మా సంఘం ద్వారా లెటర్ని వారికి పంపించడం జరుగుతుంది అని అన్నారు . ఇలాంటి జీవో వలన కార్మికులు జీవితాలు బుగ్గిపాలు అయ్యే పరిస్థితి ఉంది కాబట్టి గత ప్రభుత్వం ఇచ్చిన జి ఓ ని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సవరణ చేసి వారికి న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాము అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఏ టి ఏ జిల్లా కార్యదర్శి కోర్స చిట్టిబాబు. మండల గౌరవ అధ్యక్షులు సోయం శేషు. సంయుక్త కార్యదర్శి శ్యామ్ కుమార్. కోర్స రాజబాబు. మహిళా సభ్యులు దుర్గ భవాని. మండలఏ టి ఏ సభ్యులు తునికి పాండురాజు. మీడియం సర్వేశ్వరరావు. మేకల అశోక్. కనితి నవీన్. పోడియం మహేష్. కనితి మురళి తదితరులు పాల్గొన్నారు.



# దమ్మపేటలో జోనల్ స్థాయి ఆటల పోటీలు ఘనంగా నిర్వహణ





**దమ్మపేట, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ప్రాంగణంలో దమ్మపేట మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి కీసరి లక్ష్మి ఆద్వర్యంలో జోనల్ స్థాయి ఆటల పోటీలు విశేషంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కీసరి లక్ష్మి మాట్లాడు తూ ఈ పోటీలలో అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు చెందిన వి ద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని, విద్యార్థుల ఉత్సాహం, క్రీడాస్ఫూర్తి చూసి అక్కడి ప్రజలు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ పీఈటీలు, పీడీలు వివిధ ఆటలు నిర్వహించారని, విద్యార్థుల ప్రతిభను బట్టి ప్రథమ, ద్వితీయ బహుమతులను ఎంపిక చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అధితి గా విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీ జారే ఆది నారాయణ విద్యార్థులకు స్వయంగా ఆ బహుమతులను అందజేశారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల శారీరక ఆరోగ్యానికి తోడ్పడటమే కాక, క్రమశిక్షణ, ధైర్యం పెంపొందించడానికి దోహదం చేస్తాయి. చదువుతో పాటు ఆటల్లోనూ విద్యార్థులు మేటి స్థానాలు సాధించాలి. ప్రభుత్వం కూడా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండల విద్యాశాఖ అధికారి శ్రీ ప్రసాదరావు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఉపాధ్యాయ సం ఘం నాయకులు కూడా హాజరై పోటీల విజయవంతానికి సహకరించారు. పోటీల నిర్వహణలో అశ్వరావుపేట, ద మ్మపేట మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని, రామనాథం, కృష్ణ, పవన్ కుమార్, పద్మ, కుమారి తదితర ఉపాధ్యాయు లు విద్యార్థులను ఉత్సాహపరుస్తూ ఆటలు సజావుగా జరిగేలా కృషి చేశారని దమ్మపేట మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి కీసరి లక్ష్మి అన్నారు. విద్యార్థులు క్రీడల్లో ప్రదర్శించిన ప్రతిభను అందరూ అభినందించారు. ఈ పోటీ ల అనంతరం విజేతలకు బహుమతు లు అందజేయడం జరిగింది. తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు విద్యార్థులను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమా లు తరచూ నిర్వహించాలని కోరారు.

## రైతుల సమస్యలపై గళమెత్తిన కాంపెల్లి కనకేష్ పటేల్

- యూరియా సరిపడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్.
- నాలుగు రోజులుగా రైతులకు భోజన సదుపాయం.

**పాల్వంచ(రూరల్ ),సెప్టెంబర్ 18,ప్రజా జ్యోతి:** మండల పరిధిలో ని కో–ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద యూరియా ఎరువు బస్తాల కోసం క్యూలలో నిలబడి ఉన్న రైతుల కోసం,సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ నాలుగు రోజులుగా భోజన వసతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పటేల్ మాట్లాడుతూ,రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందిని వివరించారు. రైతులకు తక్షణమే,తగినంత యూరియా సరఫరా చేయవలసిన అవసరాన్ని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ భోజన వసతి కార్యక్రమం రైతులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో తన సొంత ఖర్చుతో కొనసాగుతుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు,ప్రస్తుత ప్రభుత్వం యూరియా సరఫరాలో విఫలమై రైతులను కష్టాల్లోకి నెట్టిందని విమర్శించారు. ఈ కష్ట సమయంలో రైతులకు సహాయం చేస్తున్న పటేల్ కు రైతుల తరపున హర్షం తెలిపారు.



## అట్టహాసంగా జిహెచ్ఎస్ లో టీఎల్ఎం మేళా



**టేకులపల్లి,సెప్టెంబర్18,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలో గురువారం బోధనోపకరణాల మేళాను అట్టహాసంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన టీఎల్ఎం మేళాలో ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలల టీఎల్ఎం మేళాను ఎంఈవో అజ్మీర జగన్ నాయక్ ప్రారంభించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సైన్స్ , గణిత, ఇంగ్లిష్, ఎన్విరాన్మెంట్ సైన్స్ పై రూపొందించిన 136 అంశాలకు చెందిన ప్రయోగాలను,పాఠ్యాంశాల అంశాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులగా 37 మందిని ఎంపిక చేశారు. ఎంఈఓ జగన్ వారికి షీల్డ్, ప్రశంస పత్రం అందించి వారిని అభినందించారు. ఎంపీపీఎస్ టేకులపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు గుగులోతు నరేష్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రైతాంగానికి యూరియా కొరత నివారించాలి

- అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్



**దమ్మపేట, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి ):** రైతులకు అవసరమైన యూరియా తక్షణమే అందించాలని, పత్తి పంటకు కనీస మద్దతు ధర రూ.10,075/–గా నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పోడు భూముల్లో పంటలను ధ్వంసం చేస్తున్న అటవీ అధికారుల తీరును ఖండిస్తూ అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో దమ్మపేట తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ,రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, రైతులు రాత్రింబగళ్లు సహకార సంఘాల కార్యాలయాల వద్ద కాపులు కాస్తూ యూరియా కోసం వేచి ఉన్నా కూడా అందడం లేదని, ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల జరుగుతోందని, రైతుల పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం సమగ్ర ఖర్చుల ఆధారంగా కనీస మద్దతు ధరలు నిర్ణయించి వాటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పత్తిపై అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పందాల్లో భాగంగా ఎత్తివేసిన 11% సుంకాన్ని వెంటనే పునరుద్ధరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పోడు భూముల్లో రైతులు ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న పంటలను అటవీ అధికారుల చేత ధ్వంసం చేయిస్తోందని, దీని మూలంగా ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకత పెరుగుతుందని, ప్రకృతి వైపరీత్యాలు, అతివృష్టి కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని, ఎన్నికల్లో ఇచ్చిన వృద్ధాప్య, వికలాంగుల పింఛన్ల హామీలను వెంటనే అమలు చేయాలని, వృద్ధాప్య పింఛన్ రూ.4000, వికలాంగుల పింఛన్ రూ.6000 హామీ ఇప్పటికీ అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఈ ధర్నాలో అఖిల భారత ఐక్య రైతు సంఘం పాల్వంచ డివిజన్ అధ్యక్షుడు బండారి వీరబాబు, నాయకులు వగ్గేల ప్రసాద్, కుంజా కాంతారావు, తామ రాముడు, కుంజ పాపారావు, బండి ఆదినారాయణ, చాప ముత్యాలరావు, కేసరి వెంకటేష్, గంగాధర నాగమణి, తెల్లం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో బీజేపీ సేవాపక్షం – 2025



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి:** భద్రాచలం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల కమిటీ ఆధ్వర్యంలో సేవాపక్షం – 2025లో భాగంగా గోదావరి తీర ప్రాంతంలో స్వచ్ఛభారత్ శ్రమదాన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో ఉన్న గోదావరి మాత విగ్రహం పరిసరాలను శుభ్రపరుస్తూ, పవిత్ర గోదావరి తీరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా మాట్లాడుతూ "కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్థాపించిన గోదావరి మాత విగ్రహం మనకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక భావనను కలిగిస్తుంది అన్నారు. భద్రాచలం వంటి పవిత్ర క్షేత్రంలో నది పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా మనం భవిష్యత్తు తరాల కోసం మంచి సంప్రదాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న సేవాపక్షం ఉద్దేశ్యం ప్రజల్లో సేవా భావనను పెంపొందించడంతో పాటు ఈ కాలంలో రక్తదానం, ఆరోగ్య శిబిరాలు, మొక్కల నాటడం, శుభ్రతా డ్రైవ్‌లు వంటి పలు కార్యక్రమాలు జరుగుతున్నాయని, అందులో భాగంగా గోదావరి తీరాన్ని శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, సేవా పక్షం కన్వీనర్ ముత్యాల చంద్రశేఖర్, కో కన్వీనర్ పేరం ఉపేందర్, శేరు శ్రీను, సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, పి.సి. కేశవ్, ఓబీసీ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు గార్లపాటి శ్రీను తదితరులు పాల్గొని శ్రమదాన్ చేశారు.

## స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలి

- స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులే ఏకగ్రీవంగా నిలవాలి
- సమస్యలు వుంటే నేరుగా నాతో చెప్పండి.
- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

**టేకులపల్లి,సెప్టెంబర్18,ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. టేకులపల్లి మండలం ఉమ్మడి బోడు గ్రామపంచాయతీలోని రామచంద్రుని పేట, కొప్పురాయి పంచాయతీలలో ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక పంచాయతీలలోని నాయకులతో సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజలను ఉచిత హామీలతో మోసగించి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను ఎండగడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై నాయకులు కార్యకర్తలను సంసిద్ధులను చేస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తూ నాయకులు కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. అలాగే పార్టీ కార్యకర్తలకు,నాయకులకు సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పండి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్,జిల్లా నాయకులు బానోతు రామానాయక్,బానోత్ కిషన్ నాయక్,దాస్ తండా మాజీ ఎంపీటీసీ భూక్య బాలకృష్ణ,స్థానిక నాయకులు ఈసాల దేవయ్య, ఈసాల ఉపేందర్,చింత వెంకన్న, ఎట్టి ప్రసాద్, దూస ప్రశాంత్,మురికి నాగేశ్వరరావు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాయి మందిరంలో సబ్ కలెక్టర్, తహసిల్దార్ ప్రత్యేక పూజలు



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి:** భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ భద్రాచల షిరిడి సాయి బాబా మందిరంలో గురువారం భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలిసారిగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఆలయాన్ని దర్శించుకొని బాబా ఆశీస్సులు పొందారు. ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, గోత్రనామాలతో అర్చన అనంతరం శాలువా కప్పి సత్కరించి బాబా వారి చిత్రపటాన్ని అందజేశారు. అలాగే భద్రాచలం తహసిల్దార్ డి. వెంకటేశ్వరరావు మధ్యాహ్న సమయంలో బాబా వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పూల మాల వేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం మధ్యాహ్న హారతిలో తహసిల్దార్ పాల్గొని ఆరోగ్య సమర్పించారు. ఆలయ కమిటీ బాబా చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమం అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ వేడుకలో ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు, ఆర్ఐ నరసింహారావు, కమిటీ సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.

## వినోబాభావే కాలనీలో కార్డెన్ సెర్చ్

- ప్రతి వాహనానికి సంబంధించిన కాగితాలు తప్పనిసరి



**ఇల్లందు, సెప్టెంబర్ 18, ప్రజాజ్యోతి:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను నేతృత్వంలో ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక 22వ వార్డు వినోబాభావే కాలనీలో ఇల్లందు సిఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 6 గంటలకు క్యాషియో (కార్డెన్ సెర్చ్) నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ కార్డెన్ సెర్చ్ లో దాదాపు 70 పైగా ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు, రెండు కార్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఎటువంటి నమోదు కాగితాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన ఇల్లందులో అనుమానిత వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ అవేర్నెస్, హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు, వాహనాలు ఇన్సూరెన్స్ చేయించుకోకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు వాటి వల్ల ఎదురయ్యే నష్టాల గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, టేకులపల్లి సిఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు హసీనా, సూర్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై కెమికల్ లారీ బోల్తా



**టేకులపల్లి, సెప్టెంబర్18,. ప్రజాజ్యోతి:** మండలంలోని బొమ్మనపల్లిలో 930 పి జాతీయ రహదారిపై కర్నూల్ నుంచి భద్రాచలం వెళ్తున్న కెమికల్ లారీ గురువారం అదుపుతప్పి బోల్తాపడింది. ఇల్లందు నుంచి కొత్తగూడెం వెళ్లే రహదారి గుంతల మాయం గా మారడంతో వాహనం అదుపు తప్పి ప్రమాదం జరిగింది అని స్థానికులు తెలుపుతున్నారు. రోడ్డు ను మరమ్మత్తులు చేయాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# బీజాపూర్ ఎన్ కౌంటర్ మావోయిస్టులు గుర్తింపు

- మృతి చెందిన ఇద్దరు మావోయిస్టులపై ఏడు లక్షలు రివార్డ్









**చర్ల, సెప్టెంబర్ 18: (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలోని నైరుతి ప్రాంతంలోని మంకేలి అడవుల్లో భద్రతా దళాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో రూ.7 లక్షల రివార్డుతో ఉన్న ఇద్దరు నక్సలైట్లు మరణించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా, డి ఆర్ జి , ఎస్ టి ఎఫ్ , కోబ్రా 202 మరియు 205 బెటాలియన్ల సంయుక్త బృందం ఈ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిందని పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. సెప్టెంబర్ 17న మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బీజాపూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని మంకేలి అడవుల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. సంఘటనా స్థలంలో శోధన సమయంలో ఇద్దరు నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. వారి నుండి .303 రైఫిల్, ఒక బి జి ఎల్ లాంచర్, మూడు బి జి ఎల్ సెల్స్, నాలుగు లైవ్ రౌండ్లు, బ్యాటరీ కార్డెక్స్ వైర్, మందులు ఇతర నక్సలైట్ మెటీరియల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించిన నక్సలైట్లు ఇటీవల ఈ ప్రాంతంలో జరిగిన అనేక హత్యలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. 2025 జూన్ 17న పెద్దకోర్మ గ్రామంలో ఒక విద్యార్థి సహా ముగ్గురు గ్రామస్తుల హత్య, ఆగస్టు 29న మంకేలి గ్రామంలో ఒక గ్రామస్థుడి హత్య, ఆగస్టు 30న గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తోడ్కా గ్రామానికి చెందిన విద్యా రాయబారి కల్లు తాటి హత్యలో వీరు పాల్గొన్నారని పోలీసులు తెలిపారు. హత్యకు గురైన నక్సలైట్లను బీజాపూర్ జిల్లా పెద్దకోర్మ నివాసి రఘు హప్కా (33 సంవత్సరాలు)గా గుర్తించారు. గంగలూర్ ఏరియా మిలిటరీ కమాండ్ సభ్యుడు ఏసీఎం అతనిపై రూ.5 లక్షల రివార్డు ప్రకటించారు. అదేవిధంగా, బీజాపూర్ పోలీస్ స్టేషన్ బోడ్లా పుస్నార్ నివాసి సుక్కు హేమ్లా (32 సంవత్సరాలు). పెద్దకోర్మ ఆర్‌పిసి మిలిషియా ప్లాటూన్ డిప్యూటీ కమాండర్. అతనిపై రూ.2 లక్షల రివార్డు ప్రకటించారు. బస్తర్ ప్రాంతంలో మోహరించిన పోలీసులు భద్రతా దళాలు ఈ ప్రాంత పౌరుల భద్రతకు పూర్తిగా కట్టుబడి ఉన్నాయని బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ పి. పేర్కొన్నారు. హింస మార్గాన్ని విడిచిపెట్టి, అమాయక పౌరులను వారి ఆస్తులను లక్ష్యంగా చేసుకోవడం ఆపాలని నక్సలైట్ కార్యకర్తలకు ఐజీ విజ్ఞప్తి చేశారు. వారికి ఇప్పుడు ఒకే ఒక మార్గం మిగిలి ఉంది అని ప్రభుత్వ పునరావాస విధానాన్ని సద్వినియోగం చేసుకుని జన జీవన స్రవంతిలో చేరి గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని అన్నారు .

## కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలి



**ఇల్లందు, సెప్టెంబర్ 18, ప్రజాజ్యోతి:** 2024– 25 వార్షికోత్సవంలో సింగరేణి సంస్థ లాభాలను ప్రకటించి కార్మికులకు 35 శాతం వాటాను ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో గురువారం స్థానిక సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సింగరేణిలో గత సంవత్సర కాలంగా రెండు సార్లు డైరెక్టర్ (పా ), ఒకసారి సి అండ్ ఎండీతో సమావేశం జరిగిన ఒప్పుకున్న అంశాలను కూడ సర్కులర్ ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. కార్మికులస్వంత ఇంటి పథకంపై కమిటీ వేసిన ఇంతవరకు ఒక సమావేశం జరుగ లేదని, దీనిపై 2009లో స్వంత ఇంటి పథకంపై సర్కులర్ ఇచ్చిన అనాడు కార్మికులు ఇష్టం పడలేదని, దాన్నే అమలు చేయండంటే కాలయాపన చేయడం వలన కార్మికవర్గం నష్టపోతున్నదన్నారు. మెడికల్ బోర్డు విషయంలో 10 సంవత్సరాల నుండి కొనసాగిన ఆనాడు లేని ఏసీబీ బూచి చూపి బోర్డు ఆపడం యాజమాన్యం చేసిన తప్పు, దీన్ని గతంలో లాగా మెడికల్ బోర్డు పెట్టాలని కోరారు. ఇన్కమ్ టాక్స్ విషయంలో కోల్ ఇండియా మాదిరిగా పెర్క్స్ పై రికవరీ చేసిన వాటిని రిఫండ్ చేయాలంటే సింగరేణి లో లాభల్లో వాటా ఇస్తున్నామని, ఇవ్వలేమని అంటున్నట్లు పేర్కొన్నారు. ఎన్నడూ లేనివిదంగా ట్రాన్స్ఫర్ పాలసీ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెట్టె కార్యక్రమాన్ని దీన్ని మార్చమంటే దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని తెలిపారు. డిస్మిస్ కార్మికులకు మరొకసారి అవకాశం ఇవ్వాలని కోరగా నాన్చివేసే ధోరణి కొనసాగిస్తున్నారన్నారు. అన్ని క్యాడర్ స్కీంలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జీఎం వీసం కృష్ణయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, ఫిట్ కార్యదర్శులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, దాట్ల వెంకటేశ్వర్లు, బానోత్ బాలాజీ, జయరాజ్, గుగులోత్ కృష్ణ, బొల్లెద్దుల శ్రీనివాస్, నూనె శ్రీనివాస్, నజీరుద్దిన్, యాకుబ్, దాట్ల శ్రీకాంత్, షేక్ సర్వర్, శ్యామ్ సుందర్, తిరుమలరావు, చిక్కా శ్రీనివాస్, వెంగళ రవి, గుగ్గల్ల శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, వివి శ్రీనివాస్, రావుజీ, నర్సయ్య, రాజు, మైఖేల్, రామారావు, సామల శ్రీనివాస్, గఫార్, రంజిత్ కుమార్, సురేష్, మురహరి, రవి, చంద్రకళ, శ్వేతా, పద్మ,పాల్గొన్నారు.

## ఆలయాలను కూడా వదలని దొంగలు

- మండలంలో వరుస దొంగతనాలు.
- బంగారు వస్తువులు వెండి వస్తువులు అపహరణ.





**జూలూరుపాడు సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం లో ఇండ్లను షాపులను చివరకు ఆలయాలను కూడా దొంగలు టార్గెట్ చేసి బంగారు వస్తువులు వెండి వస్తువులు మాయం చేస్తున్నారు. రాత్రి సమయాలలో తాళాలను పగలకొట్టి ఇంట్లో నగదును వస్తువులను సైతం మాయం చేస్తున్నారు గత రెండు రోజులు క్రితం పడమటి నరసాపురంలో ఉన్న ఓ షాపులో చోరీ చేశారు అదే రోజు ఇంటి తలుపుల కాలం పగలకొట్టి బంగారు వస్తువులతో పాటు వెండి వస్తువులను సైతం అపహరించారు. బుధవారం రాత్రి సమయంలో కొమ్ముగూడెం లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో తలుపుల తాళం పగల కొట్టి అమ్మవారి కు చెందిన ముక్కుపుడకలు పుస్తెలతాడును సైతం దొంగలు అపహరించారు వెండి వస్తువులను కూడా దొంగిలించినట్లు గుర్తించారు గుడిని శుభ్రం చేసేందుకు వెళ్లిన వ్యక్తి తలుపులు తాళం పగలకొట్టి ఉండడంతో అనుమానం వచ్చి ఆలయ కమిటీ సభ్యులకు తెలియజేయగా గ్రామస్తులు సహాయంతో వారందరూ వచ్చి గుడిని పరిశీలించారు గుడిలో ఉన్న అమ్మవారి వస్తువులు చోరీకి గురి అయినట్లు గుర్తించారు ఈ విషయాన్ని ఇస్తాను పోలీసులకు తెలియజేయడంతో ఎస్ఐ బాదావత్ రవి తన సిబ్బందితో ఆలయం వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.